# కంటి పుస్తకము

## రోగి అవగాహన కొరకైన చిత్రాలతో కూడిన గైడ్

తయారు చేసినవారు

orbis

# కంటి పుస్తకము

అభివృద్ధిపరచి మరియు నిధులు ఇచ్చిన వారు: FHMD Foundation for Health and Mind Development

చిత్రాలు: రాబ్ ఫ్లీపెల్

ముద్రించినవారు: ఆర్బిస్ ఇంటర్నేషనల్ (Orbis International)
ఇండియా దేశ కార్యాలయము
301, సాలిటైర్ ప్లాజా,
ఎంజి రోడ్, గురు ద్రోణాచార్య మెట్రో స్టేషన్ దగ్గర,
గురుగ్రాం, హర్యానా - 122002
T 91.124.4284601 | F 91.124.4284602

ఈ పుస్తకంలోని ఏ భాగాన్నైనా ప్రచురణకర్త యొక్క అనుమతి లేకుండా
పునరుత్పాదన చేయడం కఠినంగా నిషేదిస్తారు

©2018, Orbis

# పరిచయం

## ఉద్దేశ్యం

ఆరోగ్య సంరక్షణ అందించడంలో కమ్యూనికేషన్ మరియు విద్య ముఖ్యమైన భాగాలు మరియు చికిత్సల ఎంపిక చేయడం మరియు వైద్య సలహాలకు కట్టుబడి ఉండటంలో రోగులు సముచిత ఆరోగ్య నిర్ణయాలు తీసుకోవడానికి చాలా అవసరమైనవి.

ఈ పుస్తకం రోగులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు లేదా సంరక్షకులతో వారి చర్చలను సులభతరం చేయడానికి వైద్యులు, కంటి సంబంధిత నర్సులు, ఆప్టోమెట్రిస్టులు, దృష్టి టెక్నీషియన్లు, కౌన్సెలర్లు మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణులు వాడడానికి ఒక సాధనంగా ఉద్దేశించబడింది.

**ఈ పుస్తకము రోగి లేదా కుటుంబంతో మాట్లాడడానికి ఒక ప్రత్యామ్నాయంగా ఉండదు. ఈ పుస్తకము వారంత వారే చదువుకోవడానికి రోగికి లేదా కుటుంబానికి ఇవ్వడానికై ఉద్దేశించింది కాదు. ఇది ఆరోగ్యసంరక్షణా నిపుణులు చర్చల కోసం ఒక సహాయకారిగా మరియు దృష్టిగా ఉపయోగించడానికి సహాయంగా రూపొందించబడింది.**

రోగులందరికీ సరిగా ఉండే వ్రాత, వర్ణన లేదా చర్చ ఏదీ ఉండదు.  కమ్యూనికేషన్‌కు తప్పక రోగి-కేంద్రమై - ప్రతి రోగికి, వారి వైద్య పరిస్థితికి, వ్యక్తిగత పరిస్థితికి, భావోద్వేగ స్థితికి, భాష మరియు విద్యా సామర్థ్యాలకు ప్రత్యేకమైనదై ఉండాలి.

# రోగి/కుటుంబం కమ్యునికేషన్ ప్రభావవంతంగా ఉండడం కోసం సూచనలు

- అన్ని పత్రాలు మరియు లభ్యంగా ఉన్న ఇతర దస్తావేజులు సమీక్షించడం ద్వారా మీరు ప్రారంభించడానికి ముందుగా సిద్ధం అవండి.
- మీకు ఆ సమాచారం ముందుగానే తెలిసినా కూడా, వైద్య సమస్య గురించి రోగిని/కుటుంబ సభ్యులను మీకు చెప్పమని అడగడం ద్వారా చర్చలను ప్రారంభించండి. వినండి - రోగి/కుటుంబం యొక్క భాషా నైపుణ్యాలు, మరియు సమస్య గురించి వారికి ఉన్న ప్రాథమిక అవగాహనను నిర్ధారించండి. వారి భావోద్వేగ స్థితి పైన శ్రద్ధ పెట్టండి. వారు ఎక్కడ నివసిస్తున్నారో, వారు క్లినిక్ వద్దకు రాకపోకలు ఎలా జరిగిస్తారో, ఒకవేళ అవసరమైతే, రోగికి తోడు రావడానికి లేదా సహాయం చేయడానికి ఎవరు అందుబాటులో ఉంటారో వంటి ప్రశ్నలు అడగండి. సేకరించిన వివరములను ఒక సముచిత స్థాయికి చేర్చటానికి ఈ సమాచారాన్ని వాడండి.
- ప్రశ్నలు అడగమని రోగిని/కుటుంబాన్ని ప్రోత్సాహించండి.
- కమ్యునికేషన్ ని నెమ్మదిగా ఇచ్చే డ్రిప్ గా అనుకోండి, త్వరగా తోసేది కాదు. సమాచారం మొత్తాన్ని ఒక్కసారిగా ఇవ్వడానికి ప్రయత్నించవద్దు.
- వృత్తినిపుణులు కాని ఇతరులకు బహుశా అర్థం కాని వైద్య పదాలను వాడడం మానండి.
- ప్రతి రోగి/కుటుంబం యొక్క నమ్మకాలను గౌరవించండి. ఒకవేళ ఒక తల్లి, "నాకు నా బిడ్డ గురించి భయంగా ఉంది" అని అంటే. "ఆందోళన పడవలసిన విషయం ఏదీ లేదు" అని బదులు ఇవ్వకండి. దానికి బదులుగా, ఆమె ఆందోళనను గౌరవించండి - "మీ బిడ్డ గురించి మీరు ఆందోళన చెందడం సహజమే. అందుకే మేము .......... చేస్తాము" లేదా, బహుశా ఒక రోగి, "నాకు నా సాంప్రదాయక వైద్యుని చూడాలని ఉంది", లేదా "నేను బాగవ్వడానికి ప్రార్థన సహాయపడుతుంది" అని అనవచ్చు. సాంప్రదాయక వైద్యులు లేదా ప్రార్థన దండగ అని అనవద్దు. వారి నమ్మకాలను గౌరవించండి.
- రోగి/కుటుంబం అర్థం చేసుకున్నారని నిర్ధారించుకోవడానికి గానూ, ప్రతి సమాచారాన్ని మీరు అందిస్తూనే ప్రశ్నలు అడగండి. "తిరిగి బోధించండి" అని పిలవబడే ఒక టెక్నిక్ వాడండి. సమస్య ఏమిటి మరియు మీరు (లేదా మేము) ఏమి చెయ్యగలమని రోగిని/కుటుంబాన్ని అడగండి?"
- మీ శరీరభాష గురించి ఆలోచించండి - మీరు ఎలా కుర్చుంటారో, లేదా నిలుచుంటారో, మీరు ఎలా మాట్లాడతారో.

# ఈ పుస్తకాన్ని ఎలా వాడాలి

కంటి సమస్య యొక్క స్వభావం మరియు కారణాన్ని మరియు ప్రతిపాదిత చికిత్సను వివరించడానికి రోగులు, వారి కుటుంబం లేదా సంరక్షకులతో మాట్లాడినప్పుడల్లా మీరు ఈ పుస్తకాన్ని ఉపయోగించవచ్చు.

మీరు నిలుచున్నా లేదా కూర్చున్నా సరే, రోగి పేజీలు చూడగలిగేలా నిశ్చితపరచుకోండి.

కన్ను యొక్క సాధారణ అనాటమీతో పుస్తకం ప్రారంభమవుతుంది.

దీనిలో వయోజన పెద్దలు పిల్లల రుగ్మతలకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి.

ప్రతి ఒక్క రుగ్మత కొరకు, మీరు వీటిని చూస్తారు:

- మీరు రోగికి చెప్పవలసిన అత్యంత ముఖ్యమైన సమాచారంతో కూడిన విషయములతో కూడిన పేజీ: సమస్య ఏమిటి; ఈ సమస్యకు మనం ఎందుకు తప్పక చికిత్స చేయాలి; మరియు చికిత్స ఎంపికలు.

  మొదటిగా, మీరు ఈ వచనాన్ని రోగికి చదివి వినిపించవచ్చు. సమయం గడిచే కొలదీ, మీరు ఆ వచనాన్ని నేర్చుకుని మీ స్వంత పద్ధతిలో ఈ సమాచారాన్ని ఎలా చెప్పాలో నేర్చుకుంటారు.


- చాలా రుగ్మతలకు, రోగికి సులభంగా అర్థం కాగల పదాలలో సమస్యను వివరించే ఒక మార్గాన్ని మేము మీకు అందించాము.

  చాలా సందర్భాలలో, మీరు రోగితో మాత్రమే కాకుండా, రోగి కుటుంబం - తల్లిదండ్రులు, ఎదిగిన పిల్లలు, సోదరుడు లేదా సోదరితో కూడా మాట్లాడతారు. రోగి ఏమి అనుభవిస్తున్నారు మరియు చికిత్స ఆలస్యం చేయడం యొక్క పరిణామాలను అర్థం చేసుకోవడం ఈ కుటుంబ సభ్యులకు ముఖ్యం.


- ఈ పుస్తకం వెనుక భాగంలో కంటి చిత్రాలతో కూడిన పేపర్ బ్లాక్ ఉంది. కంటి సమస్య యొక్క ప్రాంతం మరియు రకాన్ని సూచించడానికి మీరు ఈ చిత్రం మీద గీయవచ్చు. ఇచ్చిన స్థలంలో కంటి సమస్య యొక్క పేరును ఖచ్చితంగా వ్రాయండి. ఈ పేజీని రోగికి లేదా కుటుంబసభ్యునికి ఇవ్వండి.

# మామూలు కన్ను


# కంటి యొక్క బాహ్య అనాటమీ




# కంటి కండరాలు



# కంటి యొక్క అంతర్గత అనాటమీ



# సాధారణ దృష్టి



# వయోజనులు

# బాహ్య వ్యాధులు

# కండ్లకలక

## సమస్య

- కండ్లకలక, పింక్ ఐ అని కూడా పిలుస్తారు, ఇది సన్నని స్పష్టమైన కణజాలం కంజంక్టైవా యొక్క శోధము, ఇది కంటి యొక్క తెల్లని భాగాన్ని కప్పి, కనురెప్ప లోపలి భాగంలో ఉంటుంది.
- లక్షణాలలో కంటి దురద మరియు నీరు కారడం, మరియు కొన్ని సార్లు అంటుకునే పసుపు పుసికట్టడం ఉంటాయి.
- కండ్లకలక ఒకటి లేదా రెండు కళ్ళకు కలుగవచ్చు.
- అత్యంత తరుచుగా ఇది ఒక అంటువ్యాధి వలన సంభవిస్తుంది. బాక్టీరియల్ మరియు వైరల్ కండ్లకలకలు రెండూ చాలా సాధారణం మరియు చాలా ఎక్కువ సోకుతాయి.
- కండ్లకలక ఎలర్జీ, గాయం లేదా ధూళి లేదా రసాయనాల నుండి కలిగే మంట వలన కూడా సంభవించవచ్చు.


## కండ్లకలకకు చికిత్స ఎందుకు చేయాలి?

- అంటువ్యాధి వల్ల కండ్లకలక సంభవిస్తే, అంటువ్యాధి ఇతర కంటికి లేదా ఇతర వ్యక్తులకు వ్యాపించవచ్చు.
- కండ్లకలక మంట కలిగించే రసాయనం వల్ల సంభవిస్తే, దానికి అత్యవసరంగా చికిత్స చేయకపోతే, కంటికి శాశ్వత నష్టానికి అది దారి తీయవచ్చు.

## చికిత్స

- వైరల్ కండ్లకలక సాధారణంగా తేలికపాటిది మరియు కొద్ది రోజుల్లోనే దాని అంతట అది తగ్గిపోతుంది.
- అయితే, బ్యాక్టీరియా కండ్లకలక స్వల్ప సందర్భాల్లో, కొద్ది రోజుల్లోనే పరిష్కరించబడగలిగినా కూడా, తరచుగా దానికి యాంటిబయాటిక్ కంటిచుక్కలు లేదా ఆయింట్‌మెంట్లతో చికిత్స చేయవలసి ఉంటుంది.
- కంటి చుక్కలు లేదా ఆయింట్‌మెంట్, అంటువ్యాధికి చికిత్స చేయడానికి గానీ లేదా నొప్పి తగ్గించడానికి గానీ అత్యంత సాధారణ చికిత్స.
- కండ్లకలక ఒక ఎలర్జీ వల్ల సంభవిస్తే, యాంటీ ఎలర్జీ మందులు ఇవ్వవచ్చు.
- రోజంతా తరుచుగా చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం.
- కళ్ళ తడిని అద్దడానికి మీరు ఒక టవల్ ఉపయోగిస్తే, ఆ టవల్‌ను ఇతరులతో పంచుకోవద్దు, ఎందుకంటే దాని వలన అంటువ్యాధి వ్యాపిస్తుంది.
- కొన్ని వారాలలో లక్షణాలు పోకపోతే, క్లినిక్ కు తిరిగి రండి.

# కండ్లకలక



# కంటిరెప్ప వాలిపోవడం (టోసిస్)

## సమస్య

- టోసిస్ లో కంటిరెప్పను పైకి ఎత్తిపెట్టే కండరము యొక్క బలహీనత వలన కంటిరెప్ప పైనది వాలిపోవడం సంభవిస్తుంది.
- అత్యంత తరుచుగా అది ఒక కంటిలో జరుగుతుంది, కాని అది రెండు కళ్ళల్లో కూడా జరుగవచ్చు.
- మామూలుగా వయసు పైబడడం వల్ల అత్యంత తరచుగా వస్తుంది.
- తరచుగా ఇది చిన్న పిల్లలలో సంభవించవచ్చు.
- కన్ను లేదా ముఖంలో నరాలకి గాయం ద్వారా సంభవించవచ్చు.
- మధుమేహము లేదా స్ట్రోక్ వంటి నిర్ధిష్ట అస్వస్థతల వలన సంభవించవచ్చు.

## టోసిస్ కి చికిత్స ఎందుకు చేయాలి?


- కంటిపాప మొత్తం లేదా కొంత భాగాన్ని కంటిరెప్ప కప్పేస్తే, అది దృష్టికి అడ్డుపడుతుంది.
- అందవిహీనంగా కనపడేలా చేస్తుంది.

## చికిత్స

- టోసిస్ ను సరిచేయడానికి మందులు లేదా సాంప్రదాయ చికిత్సలు లేవు.
- కనురెప్పను పైకి లేపడం ఉన్న ఒకే ఒక్క చికిత్స శస్త్రచికిత్స మాత్రమే.

*[టోసిస్ ఒక కిటికీపై పడే ఒక కిటికీ నీడ వలె ఉంటుంది. నీడ ఎంత కిందకు దిగితే, మీరు అంత తక్కువ చూస్తారు, ఇకపై ఇంక ఏమాత్రమూ చూడలేనంత వరకు.]*

# కంటిరెప్ప వాలిపోవడం (టోసిస్)



తొలి దశ టోసిస్



ముదిరిన టోసిస్



విపరీతమైన టోసిస్

# కంటిరెప్ప వాలిపోవడం (టోసిస్)



సాధారణము



తొలి దశ టోసిస్



ముదిరిన టోసిస్



విపరీతమైన టోసిస్

# కెలేజియాస్

## సమస్య

- కెలేజియాన్ అనేది కనురెప్పలో ఉన్న ఒక చిన్న గడ్డు, ఇది ఒక నూనె గ్రంధి మూసుకుపోవడం వల్ల ఏర్పడుతుంది. ఇది మామూలుగా నొప్పి వేయదు.
- చాలా తరుచుగా, ఒక కెలేజియాన్ దాదాపు ఒక నెలలో దానంతట అదే పోతుంది.


## కెలేజియాస్ కి చికిత్స ఎందుకు చేయాలి?

- కెలేజియాన్ కంటిపై ఒత్తిడి తీసుకురాగలదు, ప్రత్యేకించి అది పెద్దదిగా ఉంటే, మరియు కాలక్రమేణా, దృష్టితో సమస్యలను కలిగిస్తుంది.
- కెలేజియాన్ దానంతట అది పోకపోతే, లేదా అది నొప్పి మరియు అసౌకర్యాన్ని కలిగిస్తే చికిత్స చేయాలి.

## చికిత్స

- దానిని నొక్కవద్దు లేదా తెరవడానికి ప్రయత్నించవద్దు!
- రోజుకు 3 నుండి 6 సార్లు, 10-15 నిమిషాలు కంటిపై వెచ్చని కాపు పెట్టండి.
- కంటి చుక్కలు లేదా ఆయింట్‌మెంట్ - కనురెప్పలకు సంబంధించి అంటువ్యాధి ఉన్నప్పుడు మాత్రమే.
- దానిని నిర్మూలించడానికి శస్త్రచికిత్స - ఇతర చికిత్సలకు స్పందించని అత్యంత తీవ్రమైన సందర్భాలలో మాత్రమే.

# కెలేజియాన్



# టెరీజియం

## సమస్య

- టెరీజియం అనేది ఒకటి లేదా రెండు కళ్ళలో ఏర్పడే క్యాన్సర్ కాని పెరుగుదల, ఇది సూర్యరశ్మికి లేదా దుమ్ము మరియు గాలి వంటి చికాకులకు గురికావడం వలన సంభవిస్తుంది.

## టెరీజియంకి ఎందుకు చికిత్స చేయాలి?


- చాలా టెరీజియా, ముఖ్యంగా చిన్నవి, హాని చేయవు మరియు ఎటువంటి చికిత్స అవసరం ఉండదు.
- కొన్ని సందర్భాలలో, దాని వలన కన్ను ఎర్రబడడం లేదా మంట కలగటం జరుగవచ్చు.
- ఒకవేళ ఆ పెరుగుదల కార్నియా యొక్క అధిక భాగాన్ని కప్పివేస్తే, అది దృష్టికి సమస్యలు కలిగించవచ్చు.
- ఒకవేళ ఆ పెరుగుదల కంటిపాపని కప్పేస్తే, అది దృష్టిని అడ్డుకోవచ్చు.

## చికిత్స


- టెరీజియం పోయేలా చేసే మందు లేదా సాంప్రదాయ వైద్యం ఏదీ లేదు.
- పెరుగుదల చిన్నది అయి ఇతర సమస్యలను కలిగించకపోతే, చికిత్స ఏదీ అవసరం లేదు.
- ఎర్రబారడం లేదా మంట ఉంటే, కంటి చుక్కలు వాడవచ్చు.
- ఒకవేళ ఆ పెరుగుదల కార్నియా లేదా కంటిపాప యొక్క అధిక భాగాన్ని కప్పేస్తే, దానిని తప్పక శస్త్రచికిత్స ద్వారా తొలగించాలి.
- ఆ పెరుగుదల తిరగబెట్టవచ్చు. పెరుగుదల ఏదైనా మరల వస్తే క్లినిక్ కి రావడం ముఖ్యం.

*[టెరీజియం ఒక కిటికీ మీద ఒక ప్రక్క నుండి లాగేసే కర్టెన్ వలె ఉంటుంది. కర్టెన్ ఎంత ఎక్కువ మూసుకుంటే, మీరు అంత తక్కువ చూడగలరు, మీరు ఇంక ఏమాత్రమూ చూడలేనంత వరకు.]*

# టెరీజియం



తొలి దశ టెరీజియం



ముదిరిన టెరీజియం



తీవ్రమైన టెరీజియం

# టెరీజియం




సాధారణము



తొలి దశ టెరీజియం



ముదిరిన టెరీజియం



తీవ్రమైన టెరీజియం

# కార్నియాపై పుండు

## సమస్య

- కార్నియాపై పుండు అనేది కంటి ముందు స్పష్టమైన కిటికీ అయిన కార్నియా యొక్క బయటి పొరలో తెరుచుకుని ఉన్న పుండు.
- కార్నియాపై పుండ్లు హెర్పెస్ వైరస్, గనేరియా వంటి అంటువ్యాధి లేదా దెబ్బ వలన సంభవించవచ్చు.


## కార్నియాపై పుండుకు చికిత్స ఎందుకు చేయాలి?

- కార్నియాపై పుండు పెంకు కట్టడం మరియు దృష్టి కోల్పోవడం లేదా కన్ను కోల్పోవడానికి దారితీయవచ్చు.

## చికిత్స

- అన్ని పుండ్లని వీలైనంత త్వరగా చికిత్స కోసం, నిపుణులైన ఒక కంటి వైద్య సిబ్బందికి కి తప్పక సూచించాలి.
- అంతర్లీన అంటువ్యాధికి (హెర్పెస్ లేదా గనేరియా వంటివి) చికిత్స చేయాలి.
- కార్నియాపై పుండు చికిత్సకు యాంటీబయాటిక్ కంటి చుక్కలు లేదా ఆయింట్‌మెంట్ ఉపయోగించబడుతుంది. మీకు చెప్పిన విధంగా ఖచ్చితంగా కంటి చుక్కలను వాడడం చాలా ముఖ్యం.
- చాలా తీవ్రమైన పుండ్లకు శస్త్రచికిత్స అవసరం కావచ్చు.

# కార్నియాపై పుండు



# నాసోలాక్రిమల్ గొట్టం అడ్డంకి

## సమస్య

- కంటి ఆరోగ్యంలో కన్నీరు ఒక ముఖ్యమైన భాగం. కన్నీరు కంటి ఉపరితలం నునుపుగా చేయడంలో సహాయపడతాయి, తద్వారా కంటి రెప్పలు సజావుగా పైకి క్రిందికి కదలడానికి వీలు కల్పిస్తుంది. కన్నీరు కంటి బయటి ఉపరితలం అయిన కంజంక్టివాకు పోషణ ఇచ్చి కాపాడుతాయి మరియు కంటికి హాని కలిగించగల దుమ్ము మరియు బ్యాక్టీరియా వంటి ఇతర వాటిని కడిగివేస్తాయి.
- ప్రతి కంటికి పైన లాక్రిమల్ గ్రంథి ద్వారా కన్నీరు ఉత్పత్తి అవుతుంది. మీరు కన్ను ఆర్పిన ప్రతిసారి, కన్నీరు కంటి మొత్తం మీద వ్యాపిస్తుంది.
- మీ కంటిరెప్పలు పైన మరియు క్రింద దాని మూలలో ఉన్న చిన్న రంధ్రాలలోకి కన్నీరు వెళ్లిపోతుంది.
- అప్పుడు అవి చిన్న కాలువల ద్వారా ముక్కు వైపు మూతలు జోడించి ఉన్న ఒక సంచిలోకి వెళతాయి, ఆపైన, ఒక గొట్టం - నాసోలాక్రిమల్ గొట్టం, లేదా కన్నీరు గొట్టం - ద్వారా క్రిందకి వచ్చి ముక్కులోకి ఖాళీ చేయబడతాయి.
- గొట్టంలో అడ్డుపడితే, కన్నీళ్లు స్పష్టమైన మార్గాన్ని కనుగొనలేవు మరియు కంటిలో నిలిచిపోతాయి, దీనివల్ల కళ్ళు నీరు కారుస్తాయి.

- నాసోలాక్రిమల్ గొట్టం అడ్డంకి (ఎన్ఎల్‌డిఓ) (NLDO) అనేది ఒకటి లేదా రెండు కన్నీరు గొట్టాల పూడిక.  ఇది నవజాతశిశువులు, పిల్లలు, లేదా వయోజనులలో సంభవించవచ్చు.
- కింది కారణాల వల్ల నాసోలాక్రిమల్ గొట్టాలు పూడుకుపోతాయి:
    - కన్నీరు గొట్టం లోపలి పొర మందం కావడం. కన్నీరు గొట్టాల యొక్క పొర మందం కావడం, వాపు లేదా శోధము కలగడం కారణాన కన్నీరు గొట్టాలు ఇరుకై పోవచ్చు. దీనిని ప్రైమరీ ఎక్వైర్డ్ నాసోలాక్రిమల్ గొట్టం అడ్డంకి (పాండో) (PANDO) అని పిలుస్తారు మరియు 40 ఏళ్లు పైబడిన మహిళల్లో ఇది సర్వసాధారణం.
    - నాసికా సమస్యలు, ఇటువంటివి: కాడ కలిగిన కణుతులు (పాలిప్స్) లేదా ముఖానికి గాయం వలన ముక్కులో ఎముక ఆకారం వంకర పోవడం.
    - సైనస్ సమస్యలు, ఇటువంటివి: అంటువ్యాధి, శస్త్రచికిత్స తర్వాత సంక్లిష్టతలు, ఒక కణితి.

# నాసొలాక్రిమల్ గొట్టం అడ్డంకి

**నాసొలాక్రిమల్ గొట్టం అడ్డంకికి చికిత్స ఎందుకు చేయాలి?**

- కంటి నుండి కన్నీళ్ళు ముక్కులోకి ప్రవహించలేకపోతే, ద్రవం కంటిలో, ఒక కొలను లాగా కూర్చుంటుంది మరియు అంటువ్యాధికి వనరుగా మారవచ్చు.

**చికిత్స**

అడ్డంకికి కారణం బట్టి చికిత్స ఉంటుంది. చికిత్స వీటిని కలిగి ఉంటుంది:

- కంటి చుక్కలు, అంటువ్యాధికి చికిత్స చేసి వాపును తగ్గించడానికి.
- పూడుకున్న గొట్టాన్ని తెరవడానికి శస్త్రచికిత్స
- ఒక కణితిని తొలిగించడానికి లేదా ఒక ఎముకలో వంకరను సరిదిద్దడానికి శస్త్రచికిత్స

# నాసొలాక్రిమల్ గొట్టం అడ్డంకి



# శుక్లం

# శుక్లం

కంటి వెనుక భాగంలో, రెటీనాపై చిత్రాలను కేంద్రీకరించడానికి కంటి లెన్స్ అవసరం. కంటి యొక్క లెన్స్ సాధారణంగా స్పష్టంగా ఉంటుంది, ఇది కంటిలోకి కాంతి వెళ్ళడానికి అనుమతిస్తుంది.

**సమస్య**

- శుక్లం అనేది లెన్స్ మబ్బుబారిపోవడం - స్పష్టంగా ఉన్న లెన్స్‌ను పాల తెలుపులోకి మారుస్తుంది. ఇది కాంతి కంటిలోకి వెళ్ళకుండా అడ్డుకుంటుంది.
- శుక్లం చిన్నదిగా మొదలవుతుంది మరియు ప్రారంభంలో దృష్టిపై తక్కువ ప్రభావం చూపవచ్చు. కానీ అది కాలంతో పాటు పెద్దది కావచ్చు, చివరికి అంధత్వానికి కారణమవుతుంది.
- శుక్లాలు ఒక కంటిలో లేదా రెండు కళ్ళల్లో రావచ్చు.
- శుక్లాలు సాధారణంగా ముసలివారిలో వస్తాయి కాని అవి పసిపిల్లలతో సహా ఏ వయసులోనైనా కనిపించవచ్చు.
- కంటికి గాయం కావడం వల్ల కూడా శుక్లం వస్తుంది.

**శుక్లానికి ఎందుకు చికిత్స చేయాలి?**


- కాలం గడిచేకొలదీ, శుక్లం కంటిలోకి కాంతి రాకుండా అడ్డుకోవడం మరింత ఎక్కువ అవుతుంది, దీని వల్ల దృష్టి నష్టం మరియు చివరికి అంధత్వం ఏర్పడుతుంది.

**చికిత్స**


- శుక్లం పోయేలా చేసే మందులు లేదా సాంప్రదాయ చికిత్సలు లేవు.
- శుక్లం చికిత్సకు ఏకైక మార్గం మబ్బుబారిన సహజ లెన్స్ ని తొలగించి, దానిని కృత్రిమ లెన్స్‌తో భర్తీ చేసే ఒక ఆపరేషన్.

*[శుక్లం కిటికీలో మురికి మరక లాంటిది. ఈ మురికి ప్రదేశం పెరిగి పెద్దది కావడంతో, మీరు తక్కువ తక్కువ చూడగలుగుతూ ఇంక చివరకు ఏమీ చూడలేనంత వరకు వస్తారు.]*


# శుక్లం




# శుక్లం



తొలి దశ శుక్లం



ముదిరిన శుక్లం



తీవ్ర శుక్లం

# శుక్లం



సాధారణము



తొలి దశ శుక్లం




ముదిరిన శుక్లం




తీవ్ర శుక్లం


# శుక్లం

## సాధారణము





# శుక్లం శస్త్రచికిత్స




కన్ను తెరిచి ఉంచి



కంటి ఉపరితలంపై చిన్న కోత పెట్టి



పాత, మబ్బుబారిన లెన్స్ తొలిగించి



క్రొత్త కృత్రిమ లెన్స్ పెడతారు.

- రోగి మెలకువగా ఉంటారు.
- కన్ను తొలిగించబడదు.
- ఆపరేషన్ దాదాపు 20 నిముషాలు తీసుకుంటుంది.
- రోగికి అనస్థీషియా ఇవ్వబడుతుంది: టాపికల్ లేదా స్థానిక లేదా, అరుదైన సందర్భాల్లో, జనరల్ అనస్థీషియా.
- ఆపరేషన్ తర్వాత, కన్నుని మూస్తూ ఒక పట్టీ ఉంటుంది.
- శస్త్రచికిత్స తరువాత రోజున రోగిని క్లినిక్ వద్ద తప్పకుండా చూడాలి.
- రోగి శస్త్రచికిత్స జరిగిన రోజున ఇంటికి వెళ్ళవచ్చు, లేదా వారి సాధారణ ఆరోగ్యం మరియు వారు క్లినిక్ నుండి ఎంత దూరం నివసిస్తున్నారు అనే దానిపై ఆధారపడి ఆసుపత్రిలో ఉండవచ్చు.
- మరుసటి రోజు పట్టీ తీసివేస్తారు మరియు రోగి వెంటనే చూడగలరు.

# శుక్లం శస్త్రచికిత్స

- రోగికి కంటి చుక్కలు ఇవ్వబడతాయి, ఇది అంటువ్యాధిని నివారించడానికి నిర్దేశించిన విధంగా ఉపయోగించాలి.
- రోగికి రెండు కళ్ళలో శుక్లం ఉంటే, ఒకదానికి ఆపరేషన్ చేస్తారు మరియు రెండవది కొన్ని వారాలు లేదా నెలల తరువాత చేస్తారు.
- ఆపరేషన్ తర్వాత కొంతమందికి కళ్ళజోడు అవసరం కావచ్చు.

## ఆపరేషనుకు ముందు



## ఆపరేషన్ తర్వాత



# గ్లోకోమా (నీటికాసు)

# గ్లకోమా (నీటికాసు)

## సమస్య

- కన్ను ఒక స్పష్టమైన ద్రవంతో నిండి ఉంటుంది.
- ఈ ద్రవం నిరంతరం తయారు అవుతూ, ఆ తర్వాత పారుతూ ఉంటుంది, అలా ఆ ద్రవం కంట్లో ఎప్పుడూ ఒకే మొత్తంలో ఉంటుంది.
- కంటి నుండి ద్రవాన్ని బయటకు తీసే మార్గం మూసివేయబడితే, కంటిలో ఎక్కువ ద్రవం ఉంటుంది, కంటిలో ఒత్తిడి పెరుగుతుంది.
- పెరిగిన ఒత్తిడి కంటికి హాని కలిగిస్తుంది మరియు చూపు తగ్గి, తరువాత అంధత్వానికి కారణమవుతుంది.
- ఈ పరిస్థితిని గ్లకోమా అంటారు.

## గ్లకోమాకు చికిత్స ఎందుకు చేయాలి?


- గ్లకోమా చికిత్స చేయకపోతే, అది ప్రక్క చూపు కోల్పోవడం లేదా అంధత్వానికి దారి తీస్తుంది.
- శుక్లం మాదిరిగా కాకుండా, కంటికి నష్టం కలగడం మరియు దృష్టిని కోల్పోవడం జరుగుతుంది.

## చికిత్సలు


- గ్కోమాని నయం చేసే సాంప్రదాయక చికిత్సలు ఏవీ లేవు.
- కంటిలో ఒత్తిడిని తగ్గించడానికి కంటి చుక్కలు ఉన్నాయి. ఈ చుక్కలు క్రమం తప్పకుండా వాడాలి.
- కంటి లోపల ఒత్తిడి మరియు పార్శ్వ దృష్ క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.
- కంటికి నష్టం మరియు పార్శ్వ దృష్ నష్టం కొనసాగితే, వైద్య చికిత్స ఉన్నప్పటికీ, అంధత్వాన్ని నివారించడానికి లేజర్ చికిత్స లేదా శస్త్రచికిత్స (మూడింటిలో అత్యంత ప్రభావవంతమైనది) అవసరం.

*[మీ కన్ను నీటి ట్యాంక్ లాంటిది - నీరు లోపలకి ప్రవహిస్తుంది మరియు నీరు బయటకు ప్రవహిస్తుంది. బయటకు మార్గం నిరోధించబడితే, నీరు బయటకు ప్రవహించదు మరియు నీటి ట్యాంక్ పేలిపోతుంది. దీన్ని సరిచేయడానికి, మీరు తప్పక బయటకు మార్గాన్ని సరిచేయాలి లేదా బయటకి కొత్త మార్గం ఉంచాలి.]*


# సాధారణము




# గ్లకోమా (నీటికాసు)




# గ్లకోమా (నీటికాసు)




సాధారణము




ప్రభావితమైనది




చికిత్స చేయబడింది

# గ్లకోమా - దృష్టి క్షేత్రంపై ప్రభావం



సాధారణము



తొలి దశ గ్లకోమా



ముదిరిన గ్లకోమా



తీవ్రమైన గ్లకోమా

# రెటీనా

# డయాబెటిక్ రెటినోపతి

## సమస్య

- రెటీనా, కంటి వెనుక భాగంలో, చాలా చిన్న రక్త నాళాలు ఉంటాయి.
- రక్తంలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పుడు (డయాబెటిస్), ఈ చిన్న రక్త నాళాలు చిట్లి కంటిలో రక్తం లేదా ద్రవం కారి రెటీనాను దెబ్బతీస్తాయి.
- ఇది కొత్త రక్త నాళాలు పెరగడానికి మరియు కాంతిని రెటీనాకు రాకుండా నిరోధించడానికి కూడా కారణమవుతుంది.
- తొలి దశలలో, లక్షణాలు ఏవీ ఉండవు.
- తరువాయి దశలలో, తేలుతున్న చుక్కలు మరియు మసకబారిన చూపు ఉంటాయి.
- అన్ని రకాల డయాబెటిస్ ఉన్న రోగులలో డయాబెటిక్ రెటినోపతి చాలా సాధారణము.


## డయాబెటిక్ రెటినోపతీకి ఎందుకు చికిత్స చేయాలి?


- చికిత్స చేయకుంటే, డయాబెటిక్ రెటినోపతి తీవ్రమైన దృష్టి నష్టానికి లేదా అంధత్వానికి దారి తీయవచ్చు.

## చికిత్సలు

- రక్త చక్కెర స్థాయిని నియంత్రించడం అవసరం.
- కంటికి నష్టం జరగకుండా వీలైనంత త్వరగా చికిత్స ప్రారంభించడం చాలా అవసరం.
- క్రొత్త రక్తనాళాల పెరుగుదల మరియు ద్రవం కారడం ఆపడానికి కంటిలో మందు యొక్క ఇంజెక్షన్ ఇస్తారు.
- లేజర్ చికిత్స, ద్రవం కారడాన్ని నెమ్మదింపజేస్తుంది.
- తీవ్రమైన సందర్భాల్లో, శస్త్రచికిత్స జోక్యం అవసరం.
- ఈ సమస్యకు చికిత్స చేయడానికి అన్ని కంటి క్లినిక్‌లు సిద్ధంగా లేవు మరియు రోగిని మరొక క్లినిక్‌కు సూచించవచ్చు.
- ఈ పరిస్థితికి సాంప్రదాయ చికిత్సలు లేవు.

# డయాబెటిక్ రెటినోపతి


సాధారణ
రెటీనా
రెటీనా
రక్తనాళాలు


డయాబెటిక్
రెటినోపతి
మైక్రోఎన్యూరిజమ్స్
క్రొత్త
రక్తనాళాల
పెరుగుదల

# డయాబెటిక్ రెటినోపతి



సాధారణము



తొలి దశ డయాబెటిక్ రెటినోపతి



ముదిరిన డయాబెటిక్ రెటినోపతి



తీవ్రమైన డయాబెటిక్ రెటినోపతి

# రెటినా విడిపోవడం మరియు రెటీనా చినుగులు

## సమస్య

- రెటీనా కంటి వెనుక గోడ మీద ఉంటుంది మరియు దృష్టికి బాధ్యత వహిస్తుంది.
- కంటి వెనుక భాగం మందపాటి ద్రవ జెల్ తో నిండి ఉంటుంది, దీనిని విట్రియస్ అంటారు. కొన్ని సార్లు, మన వయసు పెరుగుతుండగా, ఈ ద్రవ జెల్ పల్చగా అయి మరియు కుంచించుకుపోతుంది, తద్వారా రెటీనాను కంటి వెనుక నుండి లాగుతుంది.
- రెటీనా కంటి వెనుక నుండి లాగివేయబడినప్పుడు, రెటీనా చిరిగిపోతుంది, ఇది రెటీనా మరియు కంటి వెనుకకు మధ్య ద్రవం వెళ్ళడానికి ఆస్కారం ఇస్తుంది. ఇది జరుగుతుండగా, రోగులకు మెరుపుతో కూడిన వెలుగులు కనపడవచ్చు.
- చిరిగిన రెటీనా యొక్క చిన్న ముక్కలు ద్రవంలో తేలవచ్చు మరియు దృష్టి క్షేత్రం అంతా అవి తేలియాడే నల్లని మచ్చల వలె కనిపిస్తాయి.  వీటిని "ఫ్లోటర్స్" అని పిలుస్తారు. అన్ని ఫ్లోటర్లు రెటీనా విడిపోవడం వలన సంభవించవు మరియు తీవ్రమైన కంటి సమస్యను సూచించకపోవచ్చు.
- కంటి వెనుక భాగంలో జతచేయబడకపోతే రెటీనా సరిగా పనిచేయదు మరియు రెటీనా విడిపడిన లేదా చిరిగిన చోట దృష్టి మసకగా అయి, దృష్టి క్షేత్రం యొక్క మూలల్లో నీడ లేదా కర్టెన్ వలె కనిపిస్తుంది.
- రెటీనా విడిపోవడం మరియు రెటీనా చిరుగులు అత్యంత సాధారణంగా పెద్ద వయసు వారిలో కనిపిస్తాయి కాని గాయం తగిలిన యువజనులలో కూడా సంభవించవచ్చు - తరచుగా అధిక ఒత్తిడి ఉండే క్రీడల నుండి జరుగుతుంది.
- రెటీనా విడిపోవడం తరుచుగా మయోపియా (దగ్గర దృష్టి) చాలా ఎక్కువగా ఉన్న వారిలో కనిపిస్తుంది. తీవ్రమైన మయోపియా ఉన్న వారిని రోజూ రెటీనా విడిపోవడం కోసం పరీక్షించాలి.

## రెటీనా విడిపోవడం కొరకు చికిత్స ఎందుకు చేయాలి?


- త్వరగా చికిత్స చేయకపోతే, చిరిగిన లేదా విడిపోయిన రెటీనా తీవ్రమైన దృష్టి నష్టం మరియు అంధత్వానికి దారితీస్తుంది.

# రెటీనా విడిపోవడం మరియు రెటీనా చినుగులు


## చికిత్సలు

- చికిత్స యొక్క లక్ష్యాలు రెటీనాలోని ఏదైనా చిరుగుదలను మరమ్మతు చేయడం మరియు రెటీనా యొక్క విడిపోయిన భాగాన్ని కంటి లోపలి గోడ మీదకు తిరిగి తరలించడం.
- చికిత్సలు అన్నిటిలోనూ కంటి తెల్ల భాగంలో ఒకటి లేదా రెండు చిన్న కోతలు పెట్టడం ద్వారా కన్నుకు శస్త్రచికిత్స చేయవలసి ఉంటుంది.
- రెటినా చిరుగులు లేజర్ ద్వారా గానీ లేదా గడ్డకట్టించే ప్రోబ్ ఉపయోగించి గానీ పరిష్కరించబడతాయి.
- కంటి లోలోపలి గోడకు తిరిగి ఆనుకునేలా రెటీనాను వెనక్కి నెట్టడానికి, కంటిలోకి వాయువు లేదా ఒక నూనెను ఇంజెక్ట్ చేయడం ద్వారా విడిపోయిన రెటీనా యొక్క కొంత భాగాన్ని సరిచేయవచ్చు. వాయువు లేదా నూనె శరీరం ద్వారా గ్రహించబడుతుంది మరియు దాని స్థానంలో కొత్త విట్రియస్ ద్రవం ఉంటుంది.
- రెటీనా విడిపోవడం మరియు రెటీనా చిరుగుదలకు చికిత్సల విజయం, విడిపోవడం లేదా చిరుగు యొక్క స్థానం మరియు పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. విజయానికి అత్యంత ముఖ్యమైన కారకం త్వరిత చికిత్స. సమస్య ఎంత త్వరగా కనుగొనబడి చికిత్స చేయబడుతుందో, విజయానికి అవకాశం అంత మెరుగా ఉంటుంది.
- దెబ్బతిన్న లేదా విడిపోయిన రెటీనాను సరిచేయడానికి అన్ని కంటి క్లినిక్‌లు సిద్ధంగా ఉండవు మరియు రోగిని స్పెషలిస్ట్ క్లినిక్‌కు సూచించవచ్చు.
- ఈ పరిస్థితికి సాంప్రదాయ చికిత్సలు లేదా మందులు లేవు.

# రెటీనా విడిపోవడం మరియు రెటీనా చినుగులు



# రెటీనా విడిపోవడం మరియు రెటీనా చినుగుకు చికిత్స



# రెటీనా విడిపోవడం



సాధారణము



ఫ్లోటర్స్



పాక్షికంగా విడిపోవడం



పూర్తిగా విడిపోవడం

# వక్రీభవన లోపాలు

## వక్రీభవన లోపాలు

ఒక సాధారణ కన్ను సంపూర్ణ గుండ్రని బంతి ఆకారంలో ఉంటుంది. కాంతి కంటి ముందు భాగంలోకి ప్రవేశించి లెన్స్ ద్వారా వెళుతుంది. లెన్స్ స్పష్టంగా మరియు సరళంగా ఉంటుంది. లెన్స్‌తో జతచేయబడిన కండరాలు, లెన్స్ ఆకారాన్ని మార్చగలవు, ఇది కంటి వెనుక భాగంలో రెటీనాపై వస్తువులను స్పష్టంగా కేంద్రీకరించడానికి అనుమతిస్తుంది.

### మయోపియా - దగ్గర దృష్టి

కన్ను సాధారణం కంటే పొడవుగా ఉంటే, లెన్స్ రెటీనా ముందు కాంతిని కేంద్రీకరిస్తుంది. దీనిని మయోపియా లేదా దగ్గర దృష్టి అని పిలుస్తారు, ఎందుకంటే మీరు దగ్గరలో ఉన్న వస్తువులను చూడవచ్చు, కాని దూరంగా ఉన్న వస్తువులు అస్పష్టంగా ఉంటాయి.

### హైపరోపియా - దూరదృష్టి

కన్ను చాలా పొట్టిగా ఉంటే, లెన్స్ రెటీనా వెనుక కాంతిని కేంద్రీకరిస్తుంది. దీనిని హైపర్మెట్రోపియా లేదా దూర దృష్టి అని పిలుస్తారు, ఎందుకంటే మీరు దూరంలో ఉన్న వస్తువులను చూడగలరు, కాని దగ్గరలో ఉన్న వస్తువులు అస్పష్టంగా ఉంటాయి.

### అసమదృష్టిని

కాంతి లెన్స్‌కు చేరేముందు, అది కంటి బయటి పొర, కార్నియా ద్వారా తప్పక వెళ్ళాలి. కార్నియా గుండ్రని ఆకారంలో ఉండాలి. కార్నియా గుండ్రంగా ఉండకపోయినా, ఆకారంలో సక్రమంగా లేకపోతే, అది కాంతిని వంచి, అన్ని చిత్రాలను అస్పష్టం చేస్తుంది.

### ప్రెస్బయోపియా (చత్వారం)

మనకు వయసు పెరిగేకొద్దీ, లెన్స్ గట్టిగా మరియు తక్కువ సరళంగా మారుతుంది మరియు చిత్రంపై దృష్టి కేంద్రీకరించడానికి లెన్స్ ని లాగడానికి గానూ, ముఖ్యంగా కంటికి దగ్గరగా ఉన్న వస్తువులకు, వయసు పైబడుతున్న కండరాలు తక్కువ సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ప్రెస్బయోపియా రెండు కళ్ళను లేదా ఒక కన్ను మాత్రమే ప్రభావితం చేస్తుంది. 35 ఏళ్లు పైబడిన ఎవరిలోనైనా ప్రెస్బయోపియా వృద్ధి చెందవచ్చు.

మీకు ఇప్పటికే మయోపియా (దగ్గర దృష్టి) లేదా హైపరోపియా (దూరదృష్టి) ఉన్నప్పటికీ ప్రెస్బయోపియా వచ్చే అవకాశం ఉంది.

# వక్రీభవన లోపాలు

## వక్రీభవన లోపాలకు ఎందుకు చికిత్స చేయాలి?

వక్రీభవన లోపాలకు చికిత్స చేయడం ద్వారా రోగికి స్పష్టంగా చూడటానికి, చదవడానికి, పని చేయడానికి, డ్రైవ్ చేయడానికి, క్రీడలను ఆడటానికి మరియు జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించగల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.

## చికిత్స

- వక్రీభవన లోపాలను కంటి వ్యాయామాలు మెరుగుపరుస్తాయని నిరూపించబడలేదు.
- అన్ని వక్రీభవన లోపాలను కళ్ళజోడుతో సరిదిద్దవచ్చు.
- కంటి లేదా కార్నియా యొక్క అసాధారణ ఆకృతికి కళ్ళజోళ్ళు సరైనవి మరియు రెటీనాపై కాంతిని సరిగ్గా కేంద్రీకరిస్తాయి.
- కళ్ళజోడు ధరించడం వల్ల కళ్ళు చెడిపోవు.
- కాంటాక్ట్ లెన్సులు మరియు వక్రీభవన శస్త్రచికిత్సలు కంటి లేదా కార్నియా ఆకారాన్ని కూడా సరిచేస్తాయి.
- వార్షిక కంటి పరీక్ష ముఖ్యం ఎందుకంటే అద్దాల శక్తి కాలక్రమేణా మారవచ్చు.

# వక్రీభవన లోపాలు



సాధారణము


మయోపియా



హైపరోపియా


అసమదృష్టిని


# సాధారణ దృష్టి



# మయోపియా




# హైపరోపియా




హైపరోపియా కన్ను నిడివి పొట్టిగా ఉంటుంది
కేంద్రీకరించబడిన కాంతి కేంద్రీయ బిందువును తప్పి రెటీనా వెనుక కేంద్రీకరించబడుతుంది


# అసమదృష్టిని



# ప్రెస్బయోపియా (చత్వారం)



# కళ్లజోడు ఎలా పని చేస్తుంది



# పీడియాట్రిక్

# పీడియాట్రిక్ కళ్ళ రుగ్మతలు మరియు చికిత్స

**పరిచయం**

నవజాత శిశువులు, శిశువులు మరియు చిన్న పిల్లలు పెద్దవారికి సమానమైన బాహ్య మరియు అంతర్గత కంటి రుగ్మతలతో బాధపడుతుంటారు, వీటిలో తరచుగా వృద్ధాప్యంతో సంబంధం ఉన్న శుక్లాలు మరియు గ్లకోమా వంటివి ఉంటాయి. అయితే, కొన్ని రుగ్మతలు రెటినోబ్లాస్టోమా, మెల్ల మరియు ప్రీమెచ్యూరిటీలో రెటినోపతి వంటివి యువ రోగులలో చాలా సాధారణమైనవి లేదా ప్రత్యేకమైనవి.

ది ఐ బుక్ యొక్క ఈ విభాగం పిల్లలలో సాధారణంగా కనిపించే పూర్తి స్థాయి రుగ్మతలను చర్చిస్తుంది. బాల రోగులను చూపించడానికి దృష్టాంతాలు అనుసరించబడ్డాయి మరియు రుగ్మత యొక్క స్వభావం లేదా దాని చికిత్సా ఎంపికలు పెద్దల నుండి భిన్నంగా ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా నొక్కి చెబుతుంది.

పెద్దవారైన రోగులు మరియు బాల రోగుల చికిత్సకు మధ్య చాలా ముఖ్యమైన వ్యత్యాసం, ముఖ్యంగా రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారిలో, చికిత్స యొక్క సమయానికి సంబంధించినది. పెద్దవారిలో, వక్రీభవన లోపం, మెల్ల, టోసిస్, టెరీజియం మరియు శుక్లం వంటి రెటీనాకు కాంతి మార్గాన్ని తగ్గించే లేదా చెదరగొట్టే పరిస్థితుల కోసం, చికిత్స ఆలస్యం చేయడం సాధారణంగా చికిత్స ఫలితాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేయదు. కంటికి మరింత నష్టాన్ని తగ్గించడానికి, అంటువ్యాధులు, గ్లకోమా మరియు డయాబెటిక్ రెటినోపతి వంటి పురోగతి చెందే పరిస్థితులకు వీలైనంత త్వరగా తప్పక చికిత్స చేయాలి.

పీడియాట్రిక్ రోగులలో, కంటి గుండా వెళుతున్న కాంతి పరిమాణాన్ని, రెటీనాను ఉత్తేజపరచడాన్ని, మరియు మెదడులో విజువల్ కార్టెక్స్‌కు సంకేతాలను పంపడాన్ని తగ్గించే ఏదైనా పరిస్థితి మెదడు యొక్క నేర్చుకునే మరియు చూసే సామర్థ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది మరియు శాశ్వతంగా దృష్టి కోల్పోవడానికి కారణం అవుతుంది. పురోగమించే పరిస్థితులకు, త్వరగా చికిత్స చేయకపోతే, పిల్లల దృష్టిని శాశ్వతంగా తగ్గిస్తుంది. అందువల్ల, పిల్లల కంటి రుగ్మతలన్నింటికీ వీలైనంత త్వరగా చికిత్స చేయటం అవసరం.

ఈ రోగుల తల్లిదండ్రులు మరియు సంరక్షకులకు చికిత్స యొక్క ఆవశ్యకతను క్రింది పేజీలు వివరిస్తాయి.


# పీడియాట్రిక్ కళ్ళ రుగ్మతలు మరియు చికిత్స

**చూడడం నేర్చుకోవడం**

మనం మన కళ్ళతో చూస్తామని అనుకోవడం సులభం. నిజానికి మనం మన మెదడుతో చూస్తాము.


- కాంతి మన కళ్ళ ద్వారా ప్రవేశిస్తుంది మరియు మన తల వెనుక భాగంలో - మన మెదడు వెనుక భాగంలో ఒక ప్రత్యేక ప్రదేశానికి తప్పక ప్రయాణించాలి.
- మనము అందరమూ చూడడం తప్పక నేర్చుకోవాలి. పిల్లల జీవితంలో మొదటి 2 సంవత్సరాలలో మెదడు చూడటం నేర్చుకుంటుంది.
- చిన్న పిల్లకి అతని లేదా ఆమె కళ్ళతో, టెరీజియం, టోసిస్, శుక్లం, రెటినోబ్లాస్టోమా, మెల్ల లేదా వక్రీభవన లోపం వంటి సమస్యలు ఉంటే, కాంతి కంటిలోకి ప్రవేశించి మెదడుకు ప్రయాణించదు. మెదడులోని ఈ భాగానికి తగినంత కాంతి రాకపోతే, ఈ ప్రత్యేక కణాలు పెరగవు మరియు సరిగా పనిచేయవు.
- ఒక చిన్న మొక్క గురించి ఆలోచించండి దానికి సమృద్ధిగా వెలుతురు లభిస్తే, అది పెరుగుతుంది. దానికి వెలుతురు అందకపోతే, అది పెరగదు.
- వయసు పెరిగాక కళ్ళలో లోపం సరిదిద్దితే, అప్పటికి బిడ్డకు సరిగ్గా కనిపించకపోవచ్చు.
- అందుకే ఈ సమస్యను ఇప్పుడు పరిష్కరించడం చాలా ముఖ్యం, ఆలస్యం చెయ్యకూడదు.
- కొంచెం వయస్సు వచ్చిన తరువాత కంటి సమస్య ప్రారంభమైతే, మెదడు అప్పటికే చూడటం నేర్చుకుంది, మరియు సమస్య సరిదిద్దబడినప్పుడు, ఆ వ్యక్తి తరచుగా సరిగ్గా చూడగలుగుతారు.


# పీడియాట్రిక్ కళ్ళ రుగ్మతలు మరియు చికిత్స





# పీడియాట్రిక్ కళ్ళ రుగ్మతలు మరియు చికిత్స





# యాంబ్లయోపియా (లేజీ ఐ)

### సమస్య

- మనకు రెండు కళ్ళు ఉన్నాయి, మరియు ప్రతి కంటికి మెదడు వెనుక భాగంలో దాని స్వంత స్థానం ఉంటుంది, ఇక్కడ దృష్టి ఏర్పడుతుంది - మనం అక్కడ చూస్తాము. రెండు కళ్ళు ఆరోగ్యంగా ఉన్నప్పుడు, మెదడు యొక్క రెండు భాగాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఒక కన్ను ఆరోగ్యంగా లేకపోతే, మెదడు యొక్క దాని సంబంధిత భాగం సరిగ్గా చూడటం నేర్చుకోదు.
- ఒక కన్ను సరిగ్గా పనిచేస్తూ, మరొక కన్ను సరిగా పనిచెయ్యకపోతే, మెదడు మంచి కంటిపై శ్రద్ధ చూపడం నేర్చుకుంటుంది మరియు సరిగా పనిచేయని కన్నును విస్మరిస్తుంది.
- ఈ పరిస్థితిని యాంబ్లయోపియా లేదా "లేజీ ఐ" అంటారు. వాస్తవానికి, ఈ కన్ను సోమరి కాదు, కానీ ఈ కన్ను తన ఇమేజ్‌ను స్వీకరించే మెదడు యొక్క భాగం సరిగా వృద్ధి చెందడం లేదు మరియు సరిగా పనిచేయడం లేదు.
- కంటి నుండి మెదడుకు వెళ్లే కాంతిని అడ్డుకునే లేదా వక్రీకరించే కంటి సమస్య వల్ల యాంబ్లయోపియా వస్తుంది. ఇందులో ఇవి ఉన్నాయి: టోసిస్, టెరీజియం, శుక్లం, గ్లకోమా, ఒక కంటిలో మరింత తీవ్రంగా ఉండే వక్రీభవన లోపాలు మరియు మెల్ల (స్ట్రాబిస్మస్).


### యాంబ్లయోపియా చికిత్స ఎందుకు చేయాలి?

- మొదట, కంటికి సరిగ్గా కనిపించకుండా ఉండటానికి కారణమయ్యే సమస్యకు చికిత్స చేయడం చాలా ముఖ్యం.
- అప్పుడు, ప్రభావితం అయిన వైపు మెదడుకు, సరిగ్గా చూడటం నేర్పడం అవసరం. ఇది చేయకపోతే, మెదడు ఎప్పుడూ చూడటానికి నేర్చుకోకపోవచ్చు మరియు ప్రభావితం అయిన వైపు మెదడు నుంచి ఎప్పుడూ కూడా మంచి దృష్టి ఉండకపోవచ్చు.


### చికిత్సలు

- కొన్నిసార్లు, బలహీనమైన కంటిలో దృష్టిని మెరుగుపరిచే కళ్ళజోడు (అద్దాలు) సరిపోవచ్చు.
- చాలా తరచుగా, మంచి కన్నుకు పట్టీ (కవర్) వేసి, బలహీనమైన కన్ను ఉపయోగించమని బిడ్డని బలవంతం చేయడం మరియు బాగా చూసేలా మెదడుకు శిక్షణ ఇవ్వడం.
- మంచి కన్నుకు పట్టీ వేయడానికి ప్రత్యామ్నాయం, అట్రోపిన్ అని పిలువబడే ఒక ప్రత్యేక కంటి చుక్కను ఉపయోగించడం, ఇది మంచి కన్ను యొక్క దృష్టిని కేంద్రీకరించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది, పట్టీ వలె అదే ప్రభావాన్ని కలిగి ఉంటుంది. పట్టీ ధరించడానికి ఇష్టపడని లేదా పట్టీ ధరించలేని చిన్న పిల్లలకు ఈ చికిత్స అనుకూలంగా ఉంటుంది.

# యాంబ్లయోపియా (లేజీ ఐ)




సాధారణము



యాంబ్లయోపియా

# తెల్ల కంటిపాప




తెల్ల కంటిపాప తీవ్రమైన కంటి వ్యాధికి సంకేతం. తెల్ల కంటిపాప ఉన్న పిల్లలందరినీ వెంటనే కంటి నిపుణుడి వద్దకు పంపించాలి!

# బాహ్య వ్యాధులు

# కండ్లకలక

## సమస్య

- కండ్లకలక లేక పింక్ ఐ అని కూడా పిలుస్తారు, ఇది సన్నని స్పష్టమైన కణజాలం కంజంక్టైవా యొక్క శోధము, ఇది కంటి యొక్క తెల్లని భాగాన్ని కప్పి, కనురెప్ప లోపలి భాగంలో ఉంటుంది.
- **నవజాత శిశువు యొక్క కండ్లకలక** తరచుగా గనేరియా బారిన పడిన తల్లి ద్వారా పుట్టినప్పుడు సంక్రమిస్తుంది. ఇది తీవ్రమైన మరియు సంభావ్యంగా అంధత్వం కలిగించే వ్యాధి, తరచుగా గనేరియా బారిన పడిన తల్లి ద్వారా పుట్టినప్పుడు, రోజులు లేదా వారాలలో సంక్రమిస్తుంది.
- **ఎలెర్జీ కండ్లకలక** నిరంతరాయంగా మరియు తీవ్రంగా ఉంటుంది. హానికరమైన సాంప్రదాయ మందులు వాడకం లేదా అనుభవం లేని వైద్య సిబ్బంది స్టెరాయిడ్ కంటి చుక్కలను ఎక్కువగా వాడటం వల్ల శుక్లం లేదా గ్లకోమా వస్తుంది.
- **కండ్లకలక**ఈ వ్యాధి కనిపించే ప్రాంతాల్లో ట్రాకోమాతో కూడా సంబంధం కలిగి ఉంటుంది.
- లక్షణాలలో కంటి దురద మరియు నీరు కారడం, మరియు కొన్నిసార్లు అంటుకునే పసుపు పుసికట్టడం ఉంటాయి.
- కండ్లకలక ఒకటి లేదా రెండు కళ్ళకు కలుగవచ్చు.
- ఇది అంటువ్యాధి, ఎలర్జీ, గాయం లేదా దుమ్ము లేదా రసాయనాల నుండి వచ్చే మంట వల్ల వస్తుంది.


## కండ్లకలకకు చికిత్స ఎందుకు చేయాలి?

- అంటువ్యాధి వల్ల కండ్లకలక సంభవిస్తే, అంటువ్యాధి ఇతర కంటికి లేదా ఇతర వ్యక్తులకు వ్యాపించవచ్చు.
- కండ్లకలక మంట కలిగించే రసాయనం వల్ల సంభవిస్తే, దానికి అత్యవసరంగా చికిత్స చేయకపోతే, కంటికి శాశ్వత నష్టానికి అది దారి తీయవచ్చు.

## చికిత్సలు

- కంటి చుక్కలు లేదా ఆయింట్‌మెంట్, అంటువ్యాధికి చికిత్స చేయడానికి గానీ లేదా శోధమును తగ్గించడానికి గానీ అత్యంత సాధారణ చికిత్స. వైరల్ కండ్లకలక సాధారణంగా తేలికపాటిది మరియు కొద్ది రోజుల్లోనే దాని అంతట అది తగ్గిపోతుంది. అయితే, బ్యాక్టీరియా కండ్లకలక స్వల్ప సందర్భాల్లో, కొద్ది రోజుల్లోనే పరిష్కరించబడగలిగినా కూడా, తరచుగా దానికి యాంటీబయాటిక్ కంటిచుక్కలు లేదా ఆయింట్‌మెంట్లతో చికిత్స చేయవలసి ఉంటుంది.
- కండ్లకలక ఒక ఎలర్జీ వల్ల సంభవిస్తే, యాంటీ ఎలర్జీ మందులు ఇవ్వవచ్చు.
- బిడ్డ రోజంతా తరుచుగా చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం.
- కళ్ళ తడిని అద్దడానికి బిడ్డ ఒక టవల్ ఉపయోగిస్తే, ఆ టవల్ ఇతరులతో పంచుకోరాదు, ఎందుకంటే దాని వలన అంటువ్యాధి వ్యాపిస్తుంది.
- బిడ్డని కన్ను రుద్దకుండా ఉండడానికి ప్రయత్నించండి.
- కండ్లకలకతో బాధపడుతున్న పిల్లలు కళ్ళు బాగుపడే వరకు పాఠశాల లేదా డే కేర్‌కు వెళ్ళకూడదు.
- కొన్ని వారాలలో లక్షణాలు పోకపోతే, క్లినిక్ కు తిరిగి రండి.

# కండ్లకలక



# కంటిరెప్ప వాలిపోవడం (టోసిస్)

## సమస్య

- టోసిస్ లో కంటిరెప్పను పైకి ఎత్తిపెట్టే కండరము యొక్క బలహీనత వలన కంటిరెప్ప పైనది వాలిపోవడం సంభవిస్తుంది.
- అత్యంత తరుచుగా అది ఒక కంటిలో జరుగుతుంది, కాని అది రెండు కళ్ళల్లో కూడా జరుగవచ్చు.
- నవజాతశిశువులు లేదా చిన్న పిల్లలలో సంభవించవచ్చు.


## టోసిస్ కి చికిత్స ఎందుకు చేయాలి?

- కంటిపాప మొత్తం లేదా కొంత భాగాన్ని కంటిరెప్ప కప్పేస్తే, అది దృష్టికి అడ్డుపడుతుంది.
- దృష్టి నిరోధించబడితే, బిడ్డ అంబ్లయోపియా (లేజీ ఐ) ను వృద్ధి చేసి దృష్టి శాశ్వతంగా తగ్గవచ్చు.. దీనిని తప్పక తక్షణమే సరిచేయాలి!
- సౌందర్య - ప్రదర్శన, ముఖ్యంగా పిల్లలకు.


## చికిత్స

- టోసిస్ ను సరిచేయడానికి మందులు లేదా సాంప్రదాయ చికిత్సలు లేవు.
- కనురెప్పను పైకి లేపడం ఉన్న ఒకే ఒక్క చికిత్స శస్త్రచికిత్స మాత్రమే.


# కంటిరెప్ప వాలిపోవడం (టోసిస్)



తొలి దశ టోసిస్



ముదిరిన టోసిస్



విపరీతమైన టోసిస్

# కంటిరెప్ప వాలిపోవడం (టోసిస్)



సాధారణము



తొలి దశ టోసిస్



ముదిరిన టోసిస్



విపరీతమైన టోసిస్

# నాసొలాక్రిమల్ గొట్టం అడ్డంకి

## సమస్య

- కంటి ఆరోగ్యంలో కన్నీరు ఒక ముఖ్యమైన భాగం. కన్నీరు కంటి ఉపరితలం చెయ్యటంలో సహాయపడుతుంది, తద్వారా కంటి రెప్పలు సజావుగా పైకి క్రిందికి కదలడానికి వీలు కల్పిస్తుంది. కన్నీరు కంటి బయటి ఉపరితలం అయిన కంజంక్టివాకు పోషణ ఇచ్చి కాపాడుతాయి మరియు కంటికి హాని కలిగించగల దుమ్ము మరియు బ్యాక్టీరియా వంటి ఇతర వాటిని కడిగివేస్తాయి.
- ప్రతి కంటికి పైన లాక్రిమల్ గ్రంధి ద్వారా కన్నీరు ఉత్పత్తి అవుతుంది. మీరు కన్ను ఆర్పిన ప్రతిసారి, కన్నీరు కంటి మొత్తం మీద వ్యాపిస్తుంది.
- మీ కంటిరెప్పలు పైన మరియు క్రింద దాని మూలలో ఉన్న చిన్న రంధ్రాలలోకి కన్నీరు వెళ్లిపోతుంది.
- అప్పుడు అవి చిన్న కాలువల ద్వారా ముక్కు వైపు మూతలు జోడించి ఉన్న ఒక సంచిలోకి వెళతాయి, ఆపైన, ఒక గొట్టం - నాసోలాక్రిమల్ గొట్టం, లేదా కన్నీరు గొట్టం - ద్వారా క్రిందకి వచ్చి ముక్కులోకి ఖాళీ చేయబడతాయి.
- ఈ గొట్టం మూసుకొని పోతే, కంటి నుండి కన్నీళ్ళు ప్రవహించలేవు మరియు కంటిలో కన్నీళ్ళు చేరతాయి.
- అడ్డుపడిన కన్నీటి గొట్టంతో పాటు ఒక శిశువు పుట్టవచ్చు ఇది చాలా సాధారణము.  అడ్డంకి కేవలం ఒక కన్ను లేదా రెండు కళ్ళకి ఉండవచ్చు.

## నాసొలాక్రిమల్ గొట్టం అడ్డంకికి చికిత్స ఎందుకు చేయాలి?

- కంటి నుండి కన్నీళ్ళు ముక్కులోకి ప్రవహించలేకపోతే, ద్రవం కంటిలో, ఒక కొలను లాగా కూర్చుంటుంది మరియు అంటువ్యాధికి వనరుగా మారవచ్చు.
- ఇది సాధారణంగా శిశువు కంటి లేదా కళ్ళలో పసుపు క్రస్ట్ గా కనిపిస్తుంది.

## చికిత్స

- ఈ పరిస్థితితో జన్మించిన శిశువులకు, తరచుగా ఇది నాలుగు నుండి ఆరు నెలల్లో మెరుగుపడుతుంది.  అంటువ్యాధి సంకేతం లేకపోతే, చికిత్స అవసరం లేదు.
- అంటువ్యాధి ఉంటే, బిడ్డకి యాంటీబయాటిక్ మందు ఇవ్వబడుతుంది - సాధారణంగా కంటి చుక్కలు.
- ఆరునెలల తరువాత అడ్డంకి పోకపోతే, చాలా సరళమైన వైద్య ప్రక్రియతో, ఒక వైద్యుడు వాటిని తెరవడం అవసరం కావచ్చు.


# నాసొలాక్రిమల్ గొట్టం అడ్డంకి

## నాసొలాక్రిమల్ గొట్టం మర్ధన


నాసోలాక్రిమల్ గొట్టానికి మర్ధన చేయడం వల్ల అక్కడ చేరుకున్న ద్రవాన్ని తొలగించవచ్చు. అన్ని సందర్భాలలో ఇది అవసరం లేదు. మీ వైద్యుడు దీనిని మీ బిడ్డకు చేయమని మీకు సిఫార్సు చేస్తే, సరయిన పద్ధతి ఇక్కడ ఉంది.

- మీ వేలితో, చాలా జాగ్రత్తగా మరియు సున్నితంగా ముక్కుని అనుకునే చోట కన్ను మూలన వత్తాలి.
- మీరు వత్తుతూ ఉండగా, మీ వేలు క్రింద వైపుగా ముక్కు యొక్క గట్టి భాగం మీద జరపాలి.
- బిడ్డ కంటిని గోరువెచ్చని నీటిలో కడిగి ఒక శుభ్రమైన బట్టతో శుభ్రం చేయండి.
- దీనిని రోజుకు మూడుసార్లు చేయాలి.

# నాసొలాక్రిమల్ గొట్టం అడ్డంకి



సాధారణము



పూడుకున్న గొట్టం

# నాసొలాక్రిమల్ గొట్టం మర్ధన



కన్ను మరియు ముక్కు మధ్య గట్టిగా నొక్కండి



ముక్కు వెంట క్రిందకి వేలు జరపండి

# శుక్లం

# శుక్లం

## సమస్య

- కంటి వెనుక భాగంలో, రెటీనాపై చిత్రాలను కేంద్రీకరించడానికి కంటి లెన్స్ అవసరం.
- కంటి యొక్క లెన్స్ సాధారణంగా స్పష్టంగా ఉంటుంది, ఇది కంటిలోకి కాంతి వెళ్ళడానికి అనుమతిస్తుంది.
- శుక్లం అనేది లెన్స్ మబ్బుబారిపోవడం - స్పష్టంగా ఉన్న లెన్స్‌ను పాల తెలుపులోకి మారుస్తుంది. ఇది కాంతి కంటిలోకి వెళ్ళకుండా అడ్డుకుంటుంది.
- శుక్లాలు ఒక కంటిలో లేదా రెండు కళ్ళల్లో రావచ్చు.
- శిశువులు శుక్లాలు కలిగి జన్మించవచ్చు.
- పిల్లలలో కంటికి గాయం వలన శుక్లం రావచ్చు.
- శుక్లం చిన్నదిగా మొదలవుతుంది మరియు ప్రారంభంలో దృష్టిపై తక్కువ ప్రభావం చూపవచ్చు. కానీ అది కాలంతో పాటు పెద్దది కావచ్చు, చివరికి అంధత్వానికి కారణమవుతుంది.

## శుక్లానికి ఎందుకు చికిత్స చేయాలి?


- కంటిలోకి కాంతిని అనుమతించడానికి పిల్లలకు తప్పక స్పష్టమైన లెన్స్ ఉండాలి. లెన్స్ స్పష్టంగా లేకపోతే, బిడ్డ దృష్టి వృద్ధి చెందదు మరియు పిల్లలకి శాశ్వతంగా దృష్టి తక్కువ కావచ్చు లేదా అంధులవుతారు.
- శాశ్వతంగా దృష్టి తగ్గడాన్ని నివారించడానికి, **శుక్లంతో జన్మించిన పిల్లలకు మొదటి కొన్ని నెలల్లోనే తప్పక చికిత్స చేయాలి.**

## చికిత్స

- శుక్లం పోయేలా చేసే మందులు లేదా సాంప్రదాయ చికిత్సలు లేవు.
- శుక్లం చికిత్సకు ఏకైక మార్గం మబ్బుబారిన సహజ లెన్స్ ని తొలగించి, దానిని కృత్రిమ లెన్స్‌తో భర్తీ చేసే ఒక ఆపరేషన్.
- శిశువులు మరియు పిల్లలలో, వీలైనంత త్వరగా చికిత్స చెయ్యడం చాలా ముఖ్యం.
- ఆపరేషన్ తర్వాత పిల్లలకు కళ్ళజోళ్ళు అవసరం.

**ముఖ్యమైన ప్రకటన: పిలలలోని తెల్ల కంటిపాపలు అన్నీ శుక్లం కాదు. తెల్ల కంటిపాప కంటిలోని క్యాన్సర్ కణితికి (రెటినోబ్లాస్టోమా) సూచన కావచ్చు కనుక వెంటనే చికిత్స తప్పక చేయాలి. పిల్లలలో తెల్ల కంటిపాప ఎల్లప్పుడూ అత్యవసర పరిస్థితిగా పరిగణించాలి!**

# శుక్లం



# శుక్లం



సాధారణము



తొలి దశ శుక్లం




ముదిరిన శుక్లం




తీవ్ర శుక్లం


**సాధారణ దృష్టి**





**శుక్లం**




# శుక్లం శస్త్రచికిత్స




కన్ను తెరిచి ఉంచి



కంటి ఉపరితలంపై చిన్న కోత పెట్టి



పాత, మబ్బుబారిన లెన్స్ తొలిగించి



క్రొత్త కృత్రిమ లెన్స్ దూర్చుతారు.

- పిల్లలకి సాధారణ అనస్థీషియా ఇవ్వబడుతుంది.
- అనస్థీషియాకు ముందు పిల్లలకి ఖాళీ కడుపు ఉండాలి.
- కన్ను తొలిగించబడదు.
- ఆపరేషన్ దాదాపు 20 నిముషాలు తీసుకుంటుంది.
- ఆపరేషన్ తర్వాత, కన్నుని మూస్తూ ఒక పట్టీ పెట్టబడుతుంది.
- సాధారణ అనస్థీషియా నుండి బిడ్డ పూర్తిగా కోలుకున్నాడని మరియు ఇంటికి ప్రయాణించగలడని వైద్యుడు నిర్ధారించే వరకు బిడ్డ ఆసుపత్రిలో ఉంటాడు.
- పట్టీ మరుసటి రోజు తొలగించబడుతుంది.
- బిడ్డకి రెండు కళ్ళలో శుక్లం ఉంటే, ఒకదానికి ఆపరేషన్ చేస్తారు మరియు రెండవది కొన్ని వారాలు లేదా నెలల తరువాత చేస్తారు.
- ఆపరేషన్ తర్వాత పిల్లలకు కళ్ళజోళ్ళు అవసరం.
- బిడ్డ పెద్దయ్యాక కళ్ళజోడు మార్చాల్సిన అవసరం ఉంది.

# శుక్లం

**ఆపరేషనుకు ముందు**



**ఆపరేషన్ తర్వాత**



# గ్లోకోమా (నీటికాసు)

# గ్లకోమా (నీటికాసు)

### సమస్య

- కన్ను ఒక స్పష్టమైన ద్రవంతో నిండి ఉంటుంది.
- ఈ ద్రవం మన శరీరం ద్వారా తయారుచేయబడి కన్నులో నింపబడి ఉంటుంది.
- కంటి నుండి ద్రవం బయటకు పోయే మార్గం మూసివేయబడితే, కంటిలో ఎక్కువ ద్రవం ఉంటుంది, తద్వారా ఒత్తిడి పెరుగుతుంది.
- పెరిగిన ఒత్తిడి కంటికి హాని కలిగిస్తుంది మరియు దృష్టి తగ్గి, తరువాత అంధత్వానికి కారణమవుతుంది.
- ఈ పరిస్థితిని గ్లకోమా అంటారు.

### గ్లకోమాకు చికిత్స ఎందుకు చేయాలి?

- గ్లకోమా చికిత్స చేయకపోతే లేదా చికిత్స ఆలస్యం అయితే, ఇది దృష్టి శాశ్వత తగ్గుదలకు కారణం కావచ్చు.
- ఒక బిడ్డ గ్లకోమాతో జన్మించినట్లయితే, వెంటనే చికిత్స చేయటం చాలా ముఖ్యం. అటువంటి పిల్లలకు, కింది పేజీలో చూపిన విధంగా కళ్ళు పెద్దవిగా ఉంటాయి ("బుల్స్ ఐ').

### చికిత్స


- గ్లకోమాని నయం చేసే సాంప్రదాయక చికిత్సలు ఏవీ లేవు.
- ఒత్తిడిని తగ్గించడానికి మందులు ఉన్నాయి, కాని గ్లకోమా ఉన్న శిశువులలో మందులు సాధారణంగా ప్రభావవంతంగా ఉండవు.
- చిన్న పిల్లలలో, కంటిలో చిన్న మార్గాలు చేయడానికి తరచుగా ఒక ఆపరేషన్ జరుగుతుంది, తద్వారా అదనపు ద్రవం ప్రవహించడానికి వీలు కల్పిస్తుంది.

# గ్లకోమా (నీటికాసు)




కళ్ళు పెద్దవిగా కనిపిస్తూ కార్నియా మసకబారినట్లుగా మరియు పొగ రంగులో ఉంటాయి.


# సాధారణము




# గ్లకోమా (నీటికాసు)




# గ్లకోమా (నీటికాసు)




సాధారణము




ప్రభావితమైనది




చికిత్స చేయబడింది

# గ్లకోమా - దృష్టి క్షేత్రంపై ప్రభావం



సాధారణము



తొలి దశ గ్లకోమా



ముదిరిన గ్లకోమా



తీవ్రమైన గ్లకోమా

మెల్ల

# మెల్ల

## సమస్య

- ప్రతి కంటికి అనుసంధానించబడిన ఆరు కండరాల ద్వారా కళ్ళ కదలిక నియంత్రించబడుతుంది.
- ఈ కండరాలు కళ్ళు అన్ని దిశల్లో కదలడానికి సహాయపడతాయి.
- రెండు కళ్ళు ఎల్లప్పుడూ కలిసి కదలాలి, తద్వారా మనకు రెండు కళ్ళు ఉన్నప్పటికీ, ఒక సమయంలో ఒకే విషయం చూస్తాము.
- కండరాలలో ఒకటి బలహీనంగా ఉంటే, కన్ను సరిగ్గా కదలదు మరియు రెండు కళ్ళు కలిసి కదలలేవు.
- దీనిని మెల్ల లేదా స్ట్రబిస్మస్ అంటారు.
- శుక్లాలు ఒక కంటిలో లేదా రెండు కళ్ళల్లో రావచ్చు.
- పిల్లలలో మెల్ల సాధారణంగా మూడు సంవత్సరాల వయస్సు ముందు సంభవిస్తుంది.
- మెల్ల అన్ని సమయాలలో ఉండవచ్చు, లేదా కొన్నిసార్లు, ముఖ్యంగా బిడ్డ అలసిపోయినప్పుడు మాత్రమే ఉండవచ్చు.
- మెల్ల ఇతర కంటి సమస్యలకు కూడా లక్షణం కావచ్చు కనుక నేత్ర వైద్యుడు పరీక్షించాలి.

## మెల్లకు చికిత్స ఎందుకు చేయాలి?

- మెల్లకు చికిత్స చేయకపోతే, బలహీనమైన కన్ను మంచి దృష్టిని వృద్ధి చేయదు మరియు "సోమరి కన్ను" అవుతుంది.
- మెల్ల ఉన్న పిల్లలు తరచూ ఆత్మనూన్యత పెంచుకుంటారు మరియు భావోద్వేగ సమస్యలను కలిగి ఉంటారు.


## చికిత్స

- శుక్లం పోయేలా చేసే మందులు లేదా సాంప్రదాయ చికిత్సలు లేవు.
- మెల్ల చాలా స్వల్పంగా ఉన్న సందర్భాల్లో, మంచి కన్నుకు పట్టీ వేయడం ద్వారా బలహీనమైన కంటిలోని కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.
- కంటి కండరాలను సరిచేయడానికి శస్త్రచికిత్స అవసరం.
- కొన్ని సందర్భాల్లో కళ్ళజోళ్ళు సూచించబడతాయి.

# మెల్ల



# కంటి కండరాలు



# మెల్ల

**ఆపరేషనుకు ముందు**



**ఆపరేషన్ తరువాతి రోజు**



రెటీనా

# రెటినోబ్లాస్టోమా

## సమస్య

- రెటినోబ్లాస్టోమా అనేది కంటి లోపల క్యాన్సర్ పెరుగుదల.
- రెటినోబ్లాస్టోమా చిన్న పిల్లలలో సంభవిస్తుంది.
- రెటినోబ్లాస్టోమా ఒకటి లేదా రెండు కళ్లల్లో సంభవిస్తుంది.


## రెటినోబ్లాస్టోమాకి చికిత్స ఎందుకు చేయాలి?

- రెటినోబ్లాస్టోమా ఒక క్యాన్సర్. దానికి చికిత్స చేయకుంటే, అది పెరిగి, వ్యాపించి మరణానికి దారి తీస్తుంది.
- రెటినోబ్లాస్టోమాకి ముందుగానే చికిత్స చేస్తే, బిడ్డ కన్నును రక్షించడం సాధ్యం అవుతుంది.
- రెటినోబ్లాస్టోమాకి ముందుగా చికిత్స చేయకపోతే, బిడ్డ ప్రాణం రక్షించే ప్రయత్నంలో కన్ను తీసివేయవలసిరావచ్చు.
- రెటినోబ్లాస్టోమాకు వీలైనంత త్వరగా చికిత్స చేయటం చాలా అవసరం ఎందుకంటే ఇది ప్రాణాంతక వ్యాధి.

## చికిత్స

- రెటినోబ్లాస్టోమాను నయం చేసే సాంప్రదాయ చికిత్స లేదు.
- రేడియేషన్ లేదా కెమోథెరపీ కణితిని కుదించడానికి వాడవచ్చు లేదా కంటిలో లేదా శరీరంలో మరెక్కడా ఏర్పడకుండా నిరోధించడానికి ఆపరేషన్ కూడా అవసరం కావచ్చు.
- రెటినోబ్లాస్టోమాకు ఉన్న ఏకైక చికిత్స, పెరుగుదలకు నేరుగా చికిత్స చేయడం మరియు కంటిని కాపాడటం లేదా బిడ్డ ప్రాణాన్ని కాపాడటానికి మొత్తం కన్ను తొలగించడం.
- కొన్ని సార్లు, కణితిని గడ్డకట్టించే (క్రయోథెరపీ) లేదా కణితిని వేడి చేసే (థర్మోథెరపీ) ప్రత్యేక సాధనాలతో కణుతులను నాశనం చేయడం సాధ్యపడుతుంది.
- రెటినోబ్లాస్టోమాకు చికిత్స పొందిన బిడ్డ తప్పనిసరిగా తదుపరి పరీక్షలు మరియు సమయానుసార తనిఖీలను చేయించుకోవాలి.

# రెటినోబ్లాస్టోమా



# రెటినోబ్లాస్టోమా

**తొలి దశ**



**ఆలస్యమైన**



**చాలా ఆలస్యమైన**



# ప్రిమెచ్యూరిటీలో రెటినోపతి (రెటినోపథి ఆఫ్ ప్రిమెచ్యూరిటీ)

**సమస్య**

- ఒక గర్భధారణ పూర్తి నిడివి 38-42 వారాలు. 32 వారాల ముందు ఒక బిడ్డ జన్మించినట్లయితే, రెటీనాలోని రక్త నాళాలు, కంటి వెనుక భాగంలో, పూర్తిగా ఏర్పడకపోవచ్చు, ఇది ROP (రెటినోపథి ఆఫ్ ప్రిమెచ్యూరిటీ, ఆర్ఒపి) అనే పరిస్థితికి దారితీస్తుంది: ప్రిమెచ్యూరిటీలో రెటినోపతి (రెటినోపథి ఆఫ్ ప్రిమెచ్యూరిటీ)
- నెలలు నిండక ముందే పుట్టిన శిశువులు అందరిలో ROP ఉండదు.
- ROP మామూలుగా రెండు కళ్ళల్లో సంభవిస్తుంది.
- నెలలు నిండక ముందే పుట్టిన అందరు శిశువులు పుట్టిన నాలుగు-ఆరు వారాల్లోపు ROP కొరకు పరీక్షించబడాలి.


**ROP కి చికిత్స ఎందుకు చేయాలి?**

- కొన్ని సందర్భాలలో ROP స్వల్పంగా ఉంటుంది మరియు దానికి ఏ చికిత్స అవసరం ఉండదు.
- ROP యొక్క తీవ్రమైన కేసులు వెంటనే చికిత్స చేయకపోతే, దృష్టి లేదా అంధత్వానికి దారితీస్తుంది.

**చికిత్స**

- సమస్య యొక్క తీవ్రతపై చికిత్స ఆధారపడి ఉంటుంది.
- అసాధారణ రక్త నాళాల పెరుగుదలను తగ్గించడానికి ఒక మందును కంటికి ఇంజెక్ట్ చేయవచ్చు.
- రెటీనాను మరమత్తు చేయడానికి లేజర్ చికిత్స వాడవచ్చు.
- చికిత్స తరచుగా సమస్యను పరిష్కరించగలదు - కాని కొన్నిసార్లు ఇది కంటికి కలిగే నష్టాన్ని మాత్రమే పరిమితం చేస్తుంది.
- చికిత్స పొందిన పిల్లలకు కంటి నిపుణుడిచే క్రమం తప్పకుండా తనిఖీలు అవసరమవుతాయి, ఎందుకంటే వారు పెరిగేకొద్దీ ఇతర దృష్టి సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంది.

# ప్రిమెచ్యూరిటీలో రెటినోపతి (రెటినోపథి ఆఫ్ ప్రిమెచ్యూరిటీ)



# వక్రీభవన లోపాలు

# పిల్లలు మరియు కళ్ళజోళ్ళు

[గమనిక: వక్రీభవన లోపాలను వివరించడానికి, విభాగంలోని వచనం మరియు చిత్రాలను ఉపయోగించండి: వక్రీభవన లోపాలు.]

పిల్లలకి కళ్ళజోళ్ళు అవసరమయ్యే అనేక కారణాలు ఉన్నాయి.

## వక్రీభవన లోపాలు

- సరిగ్గా చూడలేని బిడ్డ, నేర్చుకోవడం మరియు ఆడటం చాలా కష్టంగా అనిపిస్తుంది. కళ్ళజోడు ధరించడం బిడ్డ చూడటానికి సహాయపడేటప్పుడు, వాటిని సూచించాలి మరియు అవి ధరించాలి.
- కళ్ళజోడు ధరించడం వల్ల పిల్లల కళ్ళు చెడిపోవు.
- దూరదృష్టి ఉన్న పిల్లలు పెద్దయ్యాక ఈ సమస్యను అధిగమిస్తారు.
- దగ్గర దృష్టి ఉన్న పిల్లలకు బహుశా కళ్ళజోళ్ళు జీవితాంతమూ అవసరమవుతాయి.

## మెల్ల

- కళ్ళజోడు ధరించడం మెల్ల మరియు సోమరి కన్ను చికిత్సలో భాగం.

## గ్లకోమా (నీటికాసు)

- గ్లకోమా ఉన్న పిల్లలు వారి దృష్టిని మెరుగుపరచడానికి కళ్ళజోళ్ళు అవసరం కావచ్చు.

## శుక్లం

- శుక్లం శస్త్రచికిత్స తర్వాత, లెన్స్ అమర్చినప్పటికీ, బిడ్డ దృష్టిని మెరుగుపరచడానికి కళ్ళజోళ్ళు అవసరం.

మీ బిడ్డకు కళ్ళజోడు సూచించబడితే, బిడ్డ అన్ని సమయాల్లో, ముఖ్యంగా పాఠశాలలో అద్దాలు ధరించడం చాలా ముఖ్యం.


# పిల్లలు మరియు కళ్ళజోళ్ళు














రోగి____________________________________________

రోగనిర్ధారణ____________________________________________

చికిత్స____________________________________________

తదుపరి క్లినిక్ సందర్శన: _____ / _____ / ______   సందర్శన నెం:_____

క్లినిక్ నందు సంప్రదించవలసిన వ్యక్తి____________________________________________

క్లినిక్ టెలిఫోన్____________________________________________

వ్యాఖ్యానాలు: ____________________________________________

____________________________________________